


ఎల్బీనగర్ ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో నిర్వహించిన మాదిగల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి.. హాజరైన ప్రజలు

# అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి

- పేదల సంక్షేమమే సీఎం కేసీఆర్ ధ్యేయం
- బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం
- ఎమ్మెల్యే, దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

మన్సూరాబాద్, నవంబర్ 19: అణగారినవర్గాల అభ్యున్నతి కోసం సీఎం కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి తెలిపారు. ఎల్బీనగర్‌లోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఎమ్మార్పీఎస్-టీఎస్ జాతీయ అధ్యక్షుడు మేడి పాపయ్యమాదిగ ఆధ్వర్యంలో నిర్వహించిన మాదిగల ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. మొదటి విడుతలో ఎల్బీనగర్‌లో 100 మందికి.. రెండో విడతలో 1100 మందికి దళిత బంధు ద్వారా ఆర్థిక సహాయం అందించడం జరిగిందని తెలిపారు. ఎన్నికల అనంతరం ప్రతి దళిత కుటుంబానికి దళితబంధును అందజేస్తామని తెలిపారు. యాభై సంవత్సరాల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం చేయలేని పనులను సీఎం కేసీఆర్ తన తొమ్మిది సంవత్సరాల పాలనలో చేసి చూపారని తెలిపారు. సుమారు 700 మంది దళిత విద్యార్థులు విదేశాల్లో చదువుకునేందుకు ఒక్కొక్కరికి రూ. 20 లక్షల చొప్పున రుణ సదుపాయం కల్పించిన ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కుతుందని తెలిపారు. పేదల అభ్యున్నతే ధ్యేయంగా సీఎం కేసీఆర్ మ్యానిఫెస్టోను రూపొందించారని తెలిపారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే డిసెంబర్ 15 నుంచి ప్రతి ఇంటికి రూ.400 గ్యాస్ సిలిండర్ అందించడం జరుగుతుందని తెలిపారు. సౌభాగ్యలక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళకు నెలకు రూ.3వేలు అందించడం జరుగుతుందని తెలిపారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీ చెప్పే మాయమాటలను నమ్మి మోసపోతే గోసపడతామని తెలిపారు. ఎల్బీనగర్‌లో మాదిగల సంక్షేమ భవన నిర్మాణం కోసం చర్యలు చేపడుతామని తెలిపారు. నవంబర్ 30 జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే ఎల్బీనగర్‌ను మరింతగా అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు జీడి నర్సింహ మాదిగ, సంగపాక ఏసూప్ మాదిగ, సూర్యప్రకాశ్, అందె రుక్కమ్మ, మామిడి రాంచందర్, మల్లెపాక యాదగిరి, గోపి మధు, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

### కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించండి

హయత్‌నగర్, నవంబర్ 19: 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి ఎల్బీనగర్ ఎమ్మెల్యే అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్‌ఎస్ ఎల్బీనగర్ నియోజకవర్గం ఇన్‌చార్జి ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్ అభ్యర్థించారు. ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా హయత్‌నగర్ డివిజన్‌లోని బంజారాకాలనీ, రంగనాయకుల గుట్ట, సుధీర్‌కుమార్ కాలనీ, ఆంధ్ర బ్యాంకు కాలనీ, భగత్ సింగ్ కాలనీ, గణేశ్‌నగర్, పెద్దమ్మ గుడి కాలనీ, సీతారాంపురం, ఆనంద్‌నగర్, మిధాని కాలనీ, డిఫెన్స్ కాలనీ, సాయి కాలనీ ఫేజ్-1, సాయికాలనీ ఫేజ్-2లల్లో హయత్‌నగర్ మాజీ కార్పొరేటర్ సామ తిరుమలరెడ్డి, బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు చెన్నగోని శ్రీధర్‌గౌడ్ ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి కృషితో ఎల్బీనగర్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశారని తెలిపారు. ఎల్బీనగర్ నియోజకవర్గం మరింత అభివృద్ధి జరగాలంటే కారు గుర్తుకు ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ డివిజన్ మాజీ అధ్యక్షుడు గుడాల మల్లేశ్ ముదిరాజ్, ఉపాధ్యక్షులు ఏర్పుల దేవ ప్రసన్నకుమార్, గుజ్జ జగన్మోహన్ రెడ్డి, సీనియర్ నాయకులు నక్క రవీందర్‌గౌడ్, భాస్కర్ సాగర్, గుత్తా లక్ష్మారెడ్డి, యానాల కృష్ణారెడ్డి, మహిళా అధ్యక్షురాలు అంజలిగౌడ్, గంగని నాగేశ్, మంద శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



ప్రచారంలో భాగంగా డ్యాన్స్ చేస్తున్న ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు

### బీఆర్‌ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

వనస్థలిపురం, నవంబర్ 19: ఎల్బీనగర్ ఎమ్మెల్యేగా దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతొ గెలిపించాలని బీఆర్‌ఎస్ వనస్థలిపురం డివిజన్ అధ్యక్షుడు చింతల రవికుమార్ గుప్తా కోరారు. ఆదివారం డివిజన్‌లోని జనప్రియ హోమ్స్, అభ్యుదయ నగర్, చింతలకుంట ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాలనీవాసులతో సమావేశాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలంతా కేసీఆర్ అభివృద్ధి, సంక్షేమ పాలనకు పట్టం కడతారన్నారు. ఎల్బీనగర్ రూపు రేఖలు మార్చిన ఘనత సుధీర్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ప్రతీ కాలనీలో అభివృద్ధి చేశారన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు పీవీ నరసింహారావు, కిశోర్ తదితరులు పాల్గొన్నారు.



జనప్రియ హోమ్స్ కాలనీవాసుల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు చింతల రవికుమార్ తదితరులు



ఇంటింటి ప్రచారంలో ఓటును అభ్యర్థిస్తున్న డివిజన్ అధ్యక్షుడు చింతల రవికుమార్



బంజారాకాలనీలో ఇంటింటికీ ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నియోజకవర్గం ఇన్‌చార్జి ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్



కొత్తపేట్ డివిజన్ స్నేహపురి కాలనీలో ప్రచారం చేస్తున్న మాజీ కార్పొరేటర్ జీవీ సాగర్‌రెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్ లింగాల రాహుల్ గౌడ్. - ఎల్బీనగర్, నవంబర్ 19



న్యూ మారుతీనగర్‌లో బీఆర్‌ఎస్ నాయకులు కోతి నర్సిరెడ్డి, బొగ్గారపు శరత్‌చంద్ర, రవీందర్ రెడ్డి, కృష్ణమూర్తి గౌడ్, తదితరులు. - ఎల్బీనగర్, నవంబర్ 19



చైతన్యపురి డివిజన్‌లో ప్రచారం చేస్తున్న మాజీ కార్పొరేటర్ జిన్నారం విఠల్‌రెడ్డి, చందు, తదితరులు. - ఎల్బీనగర్, నవంబర్ 19